# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 67 గుంటూరు, సోమవారం 17- 11 - 2025 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## మాస్టార్‌ని ఆకాశానికెత్తిన నారా లోకేష్




ఇంటర్నెట్ డెస్క్: ఆ మాస్టారు ఏపీ మంత్రి నారా లోకేష్ మనసుదోచారు. పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పడానికి సదరు మాస్టారు ఎంచుకున్న విధానం మంత్రి నారా లోకేష్‌ను బాగా ఆకట్టుకుంది. పిల్లలతో ఆడుతూ పాడుతూ, పునాది అభ్యసనాల(బేసిక్ ఫౌండేషన్) ద్వారా విద్యా వికాసానికి పాటుపడుతున్న ఆయన్ని ఇవాళ(ఆదివారం) ప్రత్యేకంగా అభినందించారు మంత్రి లోకేష్. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు. ఈ సందర్భంలో నారా లోకేష్ ఏమన్నారంటే, 'అనకాపల్లి జిల్లా, పరవాడ మండలం, బాపడుపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సింగిల్ టీచర్ కొరుపోలు గంగాధర్ మాస్టారికి అభినందనలు. పురాతన వస్తువులు సేకరించి, పేరుతో బడిలో ప్రదర్శించి.. వాటి చరిత్రను, ఉపయోగాన్ని పిల్లలకు వివరించిన తీరు బాగుంది మాస్టారు. వినూత్న బోధనా పద్ధతులు, విద్యార్థుల అభ్యసనాలను లక్షలాది ఫాలోవర్లు ఉన్న మీ సోషల్ మీడియా అక్కౌంట్ల ద్వారా ప్రచారం చేస్తున్నారని తెలిసి చాలా సంతోషించాను. మీ కృషి మరింత మందికి స్ఫూర్తిగా నిలుస్తుంది మాస్టారు.' అని నారా లోకేష్ సదరు మాస్టారుని ప్రోత్సహించే ప్రయత్నం చేశారు.

## భారత్ ను ప్రపంచంలోనే నెం 1 చేయాలనేదే

# మోదీ కృషి





**అమరావతి, నవంబర్ 16 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** చాయ్‌వాలాగా జీవితం ప్రారంభించిన నరేంద్ర మోదీ ఈరోజు దేశానికి ప్రధానమంత్రి కాగలిగారంటే అందుకు కారణం భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాలేనని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దేశాన్ని ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టేందుకు ప్రధాని మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన ప్రశంసించారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో 'భారత రాజ్యాంగం - 75 సంవత్సరాలు' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, తాను ముఖ్యమంత్రిగా, జస్టిస్ గవాయ్ సీజేఐగా, జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఏపీ హైకోర్టు సీజేగా తమ విధులను నిర్వర్తిస్తున్నామంటే అదంతా రాజ్యాంగం కల్పించిన గొప్ప అవకాశమేనని పేర్కొన్నారు. సీజేఐ జస్టిస్ గవాయ్‌పై చంద్రబాబు ప్రత్యేక ప్రశంసలు కురిపించారు. జస్టిస్ గవాయ్ మహారాష్ట్రలోని అమరావతి ప్రాంతం నుంచి వచ్చారని గుర్తుచేశారు. అత్యున్నత పదవిలో ఉన్నప్పటికీ ఆయన ఎంతో నిరాడంబరంగా ఉంటారని, ఎల్లప్పుడూ సమానత్వానికి ప్రాధాన్యత ఇస్తారని కొనియాడారు. "జస్టిస్ గవాయ్ చాలా మంచి మనసున్న వ్యక్తి. ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకునే గొప్ప తీర్పులను ఆయన వెలువరించారు" అని చంద్రబాబు అన్నారు. భారతదేశ భవిష్యత్తుపై చంద్రబాబు బలమైన విశ్వాసం వ్యక్తం చేశారు. "ప్రపంచంలోని అనేక దేశాలు యువత కొరతతో ఇబ్బందులు పడుతున్నాయి. కానీ, మన దేశంలో ఆ సమస్య లేదు. అపారమైన మానవ వనరులు మన సొంతం. సంస్కరణల తర్వాత ప్రజల ఆలోచనా విధానంలో మార్పు వచ్చింది. 2047 నాటికి ప్రపంచవ్యాప్తంగా భారతీయులు అత్యంత ప్రభావశీల శక్తిగా ఎదుగుతారన్న నమ్మకం నాకుంది" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సమాజంలో తప్పులు జరిగినప్పుడు వాటిని సరిదిద్ది, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో న్యాయవ్యవస్థ పాత్ర అత్యంత కీలకమని చంద్రబాబు నొక్కిచెప్పారు. ఆధునిక కాలంలో సోషల్ మీడియా ప్రభావంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "సోషల్ మీడియా వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరూ ఎడిటర్‌గా మారిపోతున్నారు. ఇష్టానుసారంగా వ్యక్తిగత దాడులకు పాల్పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో దేశ ప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలి'' అని ఆయన పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రసాదించిన 'ఒక వ్యక్తి-ఒక ఓటు' హక్కు ఒక గొప్ప వరమని చంద్రబాబు అభివర్ణించారు. "కొన్ని దేశాల్లో ఇప్పటికీ ప్రజలకు సమాన ఓటు హక్కు లేదు. కానీ, భారతదేశంలో పేద, ధనిక, స్త్రీ, పురుష బేధం లేకుండా అందరికీ సమాన ఓటు హక్కు ఉంది" అని ఆయన వివరించారు. సామాజిక, ఆర్థిక సమానత్వం ఉన్న సమాజాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వ విధానాలు ఈ సమానత్వాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన తెలిపారు. "ఆరోగ్యకరమైన, సంపన్నమైన, సంతోషకరమైన సమాజాన్ని నిర్మించాలన్నదే నా ప్రణాళిక. ఇందుకు ప్రతి ఒక్కరి సహకారం కోరుతున్నాను" అని చంద్రబాబు తన ప్రసంగాన్ని ముగించారు.

## రామోజీ స్ఫూర్తితో తెలుగు భాష పరిరక్షణకు కృషి చేస్తానని హామీ



**అమరావతి, నవంబర్ 16 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు, అక్షర యోధుడు స్వర్గీయ రామోజీరావు.. ప్రజల పక్షాన నిలిచి పోరాడిన ఒక గొప్ప యోధుడని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. హైదరాబాద్‌లో ఆదివారం ఘనంగా జరిగిన 'రామోజీ ఎక్సలెన్స్ జాతీయ అవార్డుల ప్రదానోత్సవం-2025' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

2 లో

## జపాన్ అగ్నిపర్వతం అగ్ని..



జపాన్‌లోని పశ్చిమ జపాన్ ద్వీపం క్యుషు లోని సకురాజిమా అగ్నిపర్వతం ఆదివారం తెల్లవారుజామున భారీగా పేలింది. వాతావరణ సంస్థ (%జీహీూ%) తెలిపినట్టు, మొదటి పేలుడు ఉదయం 1 గంటల సమయంలో జరిగింది. ఆ తర్వాత ఉదయం 2:30 మరియు 8:50 గంటలకు మరిన్ని పేలుళ్లు సంభవించాయి. ఈ మూడు పేలుళ్లు చాలా శక్తివంతంగా ఉండటంతో, లావా మరియు బూడిద ఆకాశంలో 4.4 కిలోమీటర్ల ఎత్తుకు ఎగిసాయి. ఇది గత 13 నెలల్లో బూడిద ఇంత ఎత్తుకు చేరిన మొదటి సందర్భం అని విశ్లేషకులు తెలిపారు. కగోషిమా నగరం మరియు పరిసర ప్రాంతాలపై బూడిద పొర పేరుకుపోవడంతో దృశ్యమానత గణనీయంగా తగ్గింది. విమానాశ్రయంలో పరిస్థితి మరింత బలహీనంగా మారింది, ఫలితంగా దాదాపు 30 విమానాలను రద్దు చేయవలసి వచ్చింది. ప్రయాణ

2 లో

## "వైసీపీ వర్గాల్లో పండగ వాతావరణం..



**నవంబర్ 16 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** విశాఖపట్నంలో రెండు రోజుల పాటు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడిన పెట్టుబడుల సదస్సులో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హాజరు కాలేదని ఇప్పుడు రాజకీయ చర్చకు దారితీస్తోంది. సదస్సు సీఐఐ ఆధ్వర్యంలో జరిగింది. ప్రధాన అతిథులుగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణ, గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి పీయూష్ గోయల్ పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రులలో నారా లోకేష్, నాదెండ్ల మనోహర్, టీజీ భరత్, కందుల దుర్గేష్ కూడా హాజరయ్యారు. పవన్ కళ్యాణ్ హాజరు కాలేదని కొందరు ఆశ్చర్యపోతున్నా, ఆయన విశాఖ సదస్సు జరుగుతున్న సమయంలో సచివాలయంలోనే విస్తృత సమీక్షలు నిర్వహించారు. ఈ అంశంపై వివిధ రాజకీయ సర్కిల్లో చర్చలు, అనుమానాలు కొనసాగుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో దీన్ని వ్యతిరేకంగా ప్రచారం చేస్తోంది. విశాఖ పెట్టుబడుల సదస్సుకు సిద్ధతలు కొన్ని నెలల ముందే ప్రారంభమయ్యాయి. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ విదేశీ పారిశ్రామికవేత్తలకు స్వయంగా ఆహ్వానాలు అందించారు. రాష్ట్రానికి గూగుల్ డేటా సెంటర్ రావడం నేపథ్యంలో సదస్సుకు ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది. జనసేన మంత్రులు కూడా సదస్సులో యాక్టివ్‌గా ఉన్నారు. నాదెండ్ల మనోహర్ ఏపీ ఇండస్ట్రియల్ ఏకోసిస్టంపై ప్రసంగించగా, కందుల దుర్గేష్ పర్యాటక రంగ ఒప్పందాలను పర్యవేక్షించారు. మంత్రులు కీలకంగా వ్యవహరించినప్పటికీ, పవన్ కళ్యాణ్ హాజరు కాకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. గత కొన్ని రోజులుగా పాలన, పర్యటనలతో బిజీగా ఉన్న పవన్, చిత్తూరు జిల్లా అటవీ ప్రాంతంలో భూమి ఆక్రమాలను పరిశీలించి, హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించారు. విశాఖ సదస్సు జరుగుతున్నప్పటికీ, ఆయన సచివాలయంలో సమన్వయ సమీక్షలు నిర్వహించారు. పంచాయితీ రాజ్, అటవీ శాఖల అభివృద్ధి, పిఠాపుర ప్రాజెక్టులపై కీలక ఆదేశాలు ఇచ్చారు. జనసేన వర్గాల ప్రకారం, పవన్ కళ్యాణ్ ఎప్పుడూ ప్రోటోకాల్‌లో సీఎం తర్వాత నిలుస్తారు. అయితే, సదస్సులో హాజరు కాకుండా సచివాలయంలో సమన్వయాన్ని నిర్వహించడం ద్వారా కొన్ని కీలక నిర్ణయాలకు క్రెడిట్ తనకే దక్కుతుందని భావించారు. పవన్ రాకపోవడం వలన వైసీపీ సోషల్ మీడియాలో కృత్రిమ ఆనందాన్ని ప్రదర్శించడం మాత్రమే జరిగింది.

## హిందూపురం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పనిచేస్తా: -నందమూరి బాలకృష్ణ



**శ్రీ సత్యసాయి జిల్లా, నవంబరు16 :** హిందూపురం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని తెలుగుదేశం పార్టీ హిందూపురం ఎమ్మెల్యే, ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణవ్యాఖ్యానించారు. ఇవాళ(ఆదివారం) హిందూపురం మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు బాలకృష్ణ. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. తనను మూడుసార్లు గెలిపించిన హిందూపురం ప్రజలకు రుణపడి ఉంటానని బాలకృష్ణ తెలిపారు. హిందూపురం ప్రాంతంలో కొత్త పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగ యువతీయువకులను ఆదుకుంటానని భరోసా కల్పించారు. ఏపీ మంత్రులంతా హిందూపురం అభివృద్ధిపై దృష్టి పెట్టారని పేర్కొన్నారు. కాగా, హిందూపురంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రెండోరోజు

2 లో



## తెలుగు పోతే వెలుగు లేదంటూ

రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు రామోజీరావు ఒక వ్యక్తి కాదని, ఆయన ఒక శక్తిమంతమైన వ్యవస్థ అని మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు అభివర్ణించారు. స్వయంకృషి, క్రమశిక్షణ, పట్టుదలతో అనేక రంగాల్లో అద్భుత విజయాలు సాధించి,

2 లో

## హిందూపురం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పనిచేస్తా: నందమూరి బాలకృష్ణ

పర్యటించారు. హిందూపురం మండలం మలుగూరులో రూ.26.5 లక్షల వ్యయంతో నిర్మించిన పశువుల ఆస్పత్రి భవనాన్ని ప్రారంభించారు. అలాగే, వాల్మీకి దేవాలయాన్ని సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు బాలకృష్ణకి ఘనంగా స్వాగతం పలికి.. తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం బాలకృష్ణ వేదపండితుల ఆశీర్వచనం పొందారు. అలాగే, హిందూపురం మున్సిపాలిటీలో రహదారులు, డ్రైనేజీ నిర్మాణ పనులకు సంబంధించి బాలాజీ సర్కిల్‌లో పైలాన్ ఆవిష్కరించారు. అనంతరం కనకదాసు జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ముద్దిరెడ్డిపల్లిలో చౌడేశ్వరి కల్యాణ మండపంలో హ్యాండ్ లూమ్స్, టెక్స్‌టైల్స్ వారి ఆధ్వర్యంలో సబ్సిడీ కింద మంజూరైన చేనేత పరికరాలను పంపిణీ చేశారు. అనంతరం సోమందేపల్లిలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## జపాన్ అగ్నిపర్వతం అగ్ని..

ికులు పలు గంటలు వేచి ఉండాల్సి వచ్చింది మరియు చాలా మంది తమ ప్రయాణాలను వాయిదా వేశారు. స్థానిక అధికారులు ప్రజలకు ఇంట్లో ఉండి, తప్పనిసరిగా మాస్కులు ధరించవలసిందిగా, అవసరం లేని ప్రయాణాలకు దూరంగా ఉండాలని సూచించారు.స్థానిక మీడియా కథనం ప్రకారం, సకురాజిమా అగ్నిపర్వతంలో చిన్న విస్ఫోటనాలు తరచుగా జరుగుతుంటాయి. కానీ ఈసారి పేలుడు గరిష్ట స్థాయికి చేరింది. ఫలితంగా బూడిద మరియు వేడి వాయువులు విస్తృతంగా బయటకు వెళ్లాయి. శాస్త్రవేత్తలు రాడార్ మరియు ఉపగ్రహాలను ఉపయోగించి అగ్నిపర్వతాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.సకురాజిమా జపాన్‌లో అత్యంత చురుకైన అగ్నిపర్వతాల్లో ఒకటి. 2019లో ఇదే అగ్నిపర్వతం 5.5 కిలోమీటర్ల ఎత్తుకు బూడిదను విసర్జించగా, ఇప్పుడు కూడా అధికారులు అత్యంత అప్రమత్తంగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటివరకు ఎటువంటి ప్రాణనష్టం లేదా పెద్ద నష్టం సంభవించకపోవడం ఉపశమనం కలిగించే విషయం. అయితే, ఈ విస్ఫోటనం నగరంలో పారిశుద్ధి మరియు రవాణాపై ప్రత్యక్ష ప్రభావం చూపుతోంది.ఈ అగ్నిపర్వతం జపాన్ "రింగ్ ఆఫ్ ఫైర్" ప్రాంతంలో ఉన్నందున, ఇక్కడ భూకంపాలు మరియు అగ్నిపర్వత విస్ఫోటనాలు తరచుగా సంభవిస్తాయని అధికారులు తెలిపారు. ప్రస్తుతం పరిస్థితిని పూర్తిగా పర్యవేక్షిస్తూ, భద్రతా ఏర్పాట్లను జారీ చేశారు.

## రామోజీ స్ఫూర్తితో తెలుగు భాష పరిరక్షణకు కృషి చేస్తానని హామీ

నమ్మిన సిద్ధాంతం కోసం, విలువల కోసం చివరి శ్వాస వరకు పోరాడిన రామోజీరావు సేవలు చిరస్మరణీయమని చంద్రబాబు పేర్కొన్నారు. ఆయన ఏర్పాటు చేసిన వ్యవస్థలు శాశ్వతంగా నిలిచి ఉంటాయని, ఆయన స్ఫూర్తి ఎందరికో ఆదర్శమని అన్నారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "అక్షర యోధుడు రామోజీరావుకు నా ఘన నివాళులు. ఆయన సేవలను ఎప్పటికీ మర్చిపోలేం. సమాజంలో ప్రతిపక్షం బలహీనంగా ఉన్నప్పుడు, ఆ లోటును రామోజీరావే తన పత్రిక ద్వారా భర్తీ చేసేవారు. ప్రభుత్వాల లోపాలను ఎత్తిచూపుతూ, ప్రజల గొంతుకగా నిలిచారు. ఆయన కేవలం ఒక మీడియా అధినేత మాత్రమే కాదు, సామాజిక బాధ్యత కలిగిన ఒక మార్గదర్శకుడు" అని ప్రశంసించారు.రామోజీరావు తన జీవితంలో ఉన్నతమైన విలువలకు కట్టుబడి ఉన్నారని చంద్రబాబు తెలిపారు. "నమ్మిన సిద్ధాంతం కోసం దేనినైనా వదులుకునే తత్వం ఆయనది. ఈనాడు పత్రికను కేవలం వార్తలకే పరిమితం చేయకుండా, ప్రజలను సమాజ సేవలో భాగస్వాములను చేశారు. ఎలాంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా, తన సొంత డబ్బుతో బాధితులను ఆదుకోవడానికి ముందుకు వచ్చేవారు. ఆయన ఒక్క పిలుపు ఇస్తే చాలు, ప్రజలు వెల్లువెత్తేవారు. ఆయనపై ప్రజలకు అంతటి నమ్మకం ఉండేది" అని చంద్రబాబు వివరించారు.రామోజీరావుకు తెలుగు భాషపై ఉన్న మమకారాన్ని ఈ సందర్భంగా చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. రామోజీరావు స్ఫూర్తితో, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలుగు భాష పరిరక్షణకు, దాని అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. "ఒక సీఎంగా తెలుగు భాషను కాపాడేందుకు ఏమైనా చేస్తాను. రామోజీరావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత మనందరిపైనా ఉంది" అని ఆయన స్పష్టం చేశారు.జర్నలిజం, గ్రామీణాభివృద్ధి, మానవ సేవ, సైన్స్ అండ్ టెక్నాలజీ, కళ-సంస్కృతి, మహిళా సాధికారత, యూత్ ఐకాన్ వంటి ఏడు విభాగాల్లో ఈ రామోజీ ఎక్సలెన్స్ అవార్డులను ప్రదానం చేశారు. రామోజీరావు ఆదర్శాలను, ఆయన సేవా దృక్పథాన్ని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఈ అవార్డులను ఏర్పాటు చేసినట్లు రామోజీ గ్రూప్ సంస్థల ప్రతినిధులు తెలిపారు.

## విశాఖ ఉక్కుపై అపోహలు సృష్టించొద్దన్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా



చంద్రబాబు విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో చేసిన వ్యాఖ్యలను వైసీపీ నేతలు ఉద్దేశపూర్వకంగా వక్రీకరిస్తూ ప్రజలను, కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ మండిపడ్డారు. విశాఖ ఉక్కు పరిరక్షణకు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని, దానిని లాభాల బాట పట్టించేందుకే

3లో

## తెలుగు పోతే వెలుగు లేదంటూ మాతృభాష ప్రాధాన్యాన్ని వివరించిన మాజీ ఉపరాష్ట్రపతి

భావి తరాలకు మార్గదర్శకంగా నిలిచిన మహోన్నత వ్యక్తి అని ఆయన కొనియాడారు. రామోజీరావు పేరిట ఏర్పాటు చేసిన రామోజీ ఎక్సలెన్స్ జాతీయ అవార్డుల ప్రదానోత్సవం ఆదివారం రామోజీ ఫిల్మ్‌సిటీలో అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన వెంకయ్యనాయుడు మాట్లాడుతూ, "రామోజీరావు లేని ఆయన సంస్థలను ఊహించుకోలేకపోతున్నాను. ఆయన కేవలం ఒక వ్యక్తి కాదు, అదొక శక్తి. జనహితమే జర్నలిజం అని నమ్మి ఆచరించిన మహామనీషి. సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చి, ప్రపంచమంతా తెలుగువారి వైపు చూసేలా ఎదిగిన ఆయన జీవితం యువతకు గొప్ప స్ఫూర్తి. ఆయన సంస్థల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎందరో లబ్ధి పొందారు. తెలుగు ప్రజల హృదయాల్లో ఆయన స్థానం శాశ్వతం" అని పేర్కొన్నారు. ప్రజా జీవితంపై రామోజీరావు వేసినంత బలమైన ముద్ర ఇటీవలి కాలంలో మరెవరూ వేయలేదని ఆయన అన్నారు.విభిన్న రంగాల్లో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులను రామోజీరావు జయంతి సందర్భంగా సత్కరించడం అభినందనీయమని వెంకయ్యనాయుడు అన్నారు. "రామోజీరావు కేవలం వ్యాపారవేత్త మాత్రమే కాదు, తెలుగు జాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన క్రాంతి దర్శి. సామాజిక నిబద్ధత అనే పునాదిపై తన విజయ సౌధాన్ని నిర్మించుకున్నారు. ఆయన పత్రికను ధర్మయుద్ధం కోసం ఉపయోగించారు. తెలుగు పోతే వెలుగు లేదు. మన మాతృభాషను కాపాడుకోవడమే మనం రామోజీరావుకు ఇచ్చే నిజమైన నివాళి" అని ఆయన ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమానికి భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, రామ్ మోహన్ నాయుడు, బండి సంజయ్ తదితరులు గౌరవ అతిథులుగా పాల్గొన్నారు.

## నవంబర్ 30 వ తేదీన కాపునాడు గోల్డెన్ జూబ్లీ మీటింగ్ ని జయప్రదం చేయండి





**: క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ :** పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ%శీ% మండల కేంద్రం క్రోసూరు లోని పెదకూరపాడు నియోజకవర్గ మహిళా కాపునాడు అధ్యక్షురాలు శ్రీమతి బట్టరుశెట్టి సులోచన నివాసం లో ఆదివారం జరిగిన కాపునాడు సమావేశానికి పల్నాడు జిల్లా అధ్యక్షులు పోలిశెట్టి వెంకట సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన గా సభాధ్యక్షులు గా రాష్ట్ర కాపునాడు ఉపాధ్యక్షులు లక్ష్మిశెట్టి పార్థ సారథి వ్యవహరించారు.ముఖ్య అతిథి పోలిశెట్టి వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 30 నా విజయవాడ లోని జింఖానా గ్రౌండ్స్ లో జరగనున్న కాపునాడు స్వర్ణోత్సవ సభను కాపునాడు సభ్యులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.అలానే త్వరలో స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గారిని కలసి నియోజక వర్గంలో నీ ప్రతి మండల కేంద్రంలో కాపు కమ్యూనిటీ హాలు నీ ఏర్పాటు చేయాలని కోరాతామన్నారు. కాపు కార్పోరేషన్ ద్వారా మంజూరు చేసే రుణాలను నియోజక వర్గం లోని కాపులకు వీలైనన్ని ఎక్కువ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు.నియోజక వర్గంలోనీ సీనియర్ టీడీపీ నాయకులు కాపు నాయకులైన ఏపూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కాపుల ఆర్థికాభివృద్ధి కోసం కృషి చేస్తుందని, కాపుల ఐక్యం గా ఉండాలని కోరారు. బెల్లంకొండ మండల కాపునాడు అధ్యక్షులు మరియు కోల్లూరుశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ చైర్మన్ ఆసుల జగన్ , క్రోసూరు మండల సొసైటీ మాజీ అధ్యక్షులు మరియు కాపునాడు పల్నాడు జిల్లా కోశాధికారి నీలం రామారావు, క్రోసూరు మార్కెట్ యార్డు డైరెక్టర్ మరియు క్రో సూరు మండల కాపునాడు అధ్యక్షులు మందడి నారాయణ, పెదకూరపాడు నియోజకవర్గ యువ కాపునాడు అధ్యక్షులు నీలం ప్రసాద్ లు మాట్లాడుతూ కాపునాడు బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.తొలుతగా అమరావతి అమరేశ్వరస్వామీ దేవాలయ ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ గా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన పోలిశెట్టి వెంకట సత్యనారాయణ ను, కోల్లూరు ప్రసన్నాంజనేయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన అశుల జగన్ ను, క్రోసూర్ మార్కెట్ యార్డు డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన మందడి నారాయణ ను, పల్నాడు జిల్లా బీజేపీ పార్టీ కార్యదర్శి గా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీమతి బట్టరుశెట్టి సులోచన ను, కాపు నాయకులు,టీడీపీ సీనియర్ నాయకులు ఏపూరి లక్ష్మీనారాయణ ను కాపునాడు సభ్యులు ఘనం గా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ కాపునాడు అధ్యక్షులు మానూరు రమేష్, అమరావతి మండల కాపునాడు అధ్యక్షులు వెంగిశెట్టి చిన్న, రాజుపాలెం మండల కాపునాడు అధ్యక్షులు పులిబండ్ల సాంబశివరావు, అచ్చంపేట మండలం మహిళా కాపునాడు అధ్యక్షురాలు సునీత, పెదకూరపాడు నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు వేల్పుల నరసింహారావు, పల్నాడు జిల్లా కాపునాడు కార్యదర్శి అప్పికట్ల శ్రీనివాసరావు, ఆంజనేయులు, సాంబశివరావు , రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత కార్యక్రమం లో పాల్గొన్న కాకతీయ స్కూల్ విద్యార్థులు







**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ :** శ్రీ కాకతీయ జూనియర్ డిగ్రీ కళాశాలల జాతీయ విద్యార్థి సేవా విభాగం విద్యార్థులు లగడపాడు, కన్నెగండ్ల గ్రామాల్లో 10/11/2025 నుండి 16/11/2025 వరకు 7 రోజుల కార్యక్రమాలను ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, మరియు ఎన్ఎస్ఎస్ ఉన్నతాధికారుల మరియు అధికారుల సహకారం, ప్రోత్సాహం, పర్యవేక్షణలో విజయవంతంగా ఆదివారం పూర్తి చేశారు. చివరి రోజుగా స్వచ్ఛతా కార్యక్రమంలో భాగంగా కన్నెగండ్ల మరియు లగడపాడు గ్రామాల్లో పబ్లిక్ ప్రదేశాల్లో పిచ్చి మొక్కలు, కంప తొలగించడంతో పాటు ఆయా ప్రదేశాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ బాబు, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ షేక్ కరీం, ఎం. వందనం బాబు, అశోక్ కృష్ణ లు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమంలో లగడపాడు గ్రామ పెద్దలు ఎన్నారై మైనేని అప్పారావు , మైనేని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైనేని అప్పారావు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు సామాజిక బాధ్యతను నేర్పించడం అనేది అభినందనీయం అన్నారు. నేడు కొందరు యువకులు అనేక వ్యసనాలకు బానిసలై తల్లిదండ్రులకు, సమాజానికి భారంగా మారడమే కాకుండా అసాంఘిక శక్తులుగా తయారవుతున్నారని అలాంటి పరిస్థితుల్లో యువతకు సమాజం పట్ల బాధ్యతను గుర్తుచేసి వారిలో నాయకత్వ లక్షణాలను పెంపొందించి మంచి పౌరులుగా తయారు చేస్తున్న కాకతీయ విద్యాసంస్థల యాజమాన్యాన్ని, అధ్యాపకులను వారు అభినందించారు. వారం రోజుల ఈ కార్యక్రమానికి ఎంతో ప్రోత్సాహం అందించిన కన్నెగండ్ల గ్రామ సర్పంచ్ కోరంపల్లి వెంకట్రామయ్య, కోరంపల్లి నరేంద్ర బాబూ, పెద్దింటి వెంకట్రావు మరియు లగడపాడు గ్రామ పెద్దలు వట్టికూటి శివయ్య, మైనేని అప్పారావు, కోటపాటి నాగమల్లేశ్వరరావు గ్రామ సర్పంచ్ వేమూరి నాగేశ్వరరావు కు కాకతీయ విద్యాసంస్థల యాజమాన్యాన్ని మరియు అధ్యాపకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ముసునూరి రమేష్ తల్లికి నివాళి అర్పించినా కొమ్మాలపాటి :

**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు నియోజకవర్గం పెదకూరపాడు గ్రామ వాస్తవ్యులు ముసునూరి రమేష్ అమ్మ కొన్ని రోజుల క్రితం మరణించిగా ఈ రోజు వారి పెద్దకర్మ కార్యక్రమం సందర్భంగా వెళ్లి వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్



# విలేకరుల సమావేశం నిర్వహించిన కొమ్మాలపాటి శ్రీధర్



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా : పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు . సందర్భంగా ఆయన మాట్లాడుతూ
ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల దిశను మార్చే చారిత్రాత్మక వేదికగా విశాఖ సి వన్ వన్ సమ్మిట్ జరిగింది

గత ఇదేళ్లు ఆంధ్రప్రదేశ్ అంటే ఒక విధ్వంసం అనుకునేవాళ్ళు..నేడు వికాసం అనుకుంటున్నారు
మన రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకు రావడానికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఎంత కృషి చేస్తున్నారు.రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన 17 నెలల్లో పెట్టుబడుల ప్రవాహం మొదలైంది.
ఇప్పటివరకు రూ.9.5 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి
613 ఒప్పందాల ద్వారా రూ. 13,25,716 కోట్ల పెట్టుబడులు, 16,13,188 ఉద్యోగాలు రావడం రాష్ట్ర అభివృద్ధి పట్ల పెట్టుబడిదారుల నమ్మకానికి ప్రత్యక్ష సాక్ష్యం
రాష్ట్ర యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పించాలనే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ విదేశీ పర్యటనలు
పెట్టుబడి దారులను ఆకర్షించడంలో పూర్తిగా విజయవంతం అయ్యాము
పరిశ్రమల స్థాపనకు కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యం ఇస్తుంది
విశాఖపట్నంలో గూగుల్ 15 బిలియన్ డాలర్ల (రూ.1.33 లక్షల కోట్లు) పెట్టుబడులు పెట్టబోతోంది.
విశాఖను గ్లోబల్ డిజిటల్ హబ్గా తీర్చిదిద్దడంలో ఈ సీఐఐ సదస్సు కీలక పాత్ర పోషించనుంది.
2019%-%24 మధ్య రాష్ట్రంలో ఉన్న పెద్ద పెద్ద కంపిణిలను సైతం వైసీపీ నేతలు పారిపోయేలా చేశారు.
జగన్ రెడ్డి పాలనలో పెట్టుబడులు రాష్ట్రాన్ని పూర్తిగా వదిలి వెళ్లాయనీ, పరిశ్రమలకు వేధింపులు, అనిశ్చితి, పన్నుల హింస పెట్టారని కొమ్మాలు పడి తెలిపారు .

# ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల దిశను మార్చే చారిత్రాత్మక వేదికగా విశాఖ నిలచింది ఎమ్మెల్యే భాష్యం

క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల దిశను మార్చే చారిత్రాత్మిక వేదికగా సి 1 1 సమ్మిట్ నిలిచిందన్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్
విశాఖలో జరిగిన సి 11 పార్ట్నర్షిప్ సదస్సు ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడుల హబ్‌గా మార్చే దిశలో అమూల్యమైన మలుపు తిరిగిందని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు.
నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పెట్టుబడులను ఆకర్షించడంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ వ్యూహాత్మక నిర్ణయాలు, వారి కృషి స్పష్టంగా ప్రతిఫలించిందని ఆయన తెలిపారు.
రాష్ట్రంలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' మాత్రమే కాదు, 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' ను అనుసరిస్తున్న ఏపీ ప్రభుత్వమే పరిశ్రమలను భారీగా ఆకర్షిస్తున్నదని ఆయన పేర్కొన్నారు.
సింగిల్ విండో సిస్టమ్, స్పష్టమైన పరిశ్రమల పాలసీలు, సీఎం ఐటి మంత్రి నేతృత్వంలోని వేగవంతమైన నిర్ణయాలు పెట్టుబడిదారులకు నమ్మకానికి కారణమయ్యాయని తెలిపారు.
రెండు రోజులలోనే మొత్తం 613 ఒప్పందాలు,13,25,716 కోట్ల పెట్టుబడులు,16,13,188 ఉద్యోగాలు రాష్ట్ర అభివృద్ధి పట్ల పెట్టుబడిదారుల విశ్వాసానికి నిదర్శనమన్నారు.
సదస్సు ప్రారంభానికి ముందే మరో 3,65,304 కోట్ల పెట్టుబడులతో 35 కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకోవడం ప్రభుత్వంపై ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.
రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులను చేరవేయడంలో మంత్రి నారా లోకేష్ తీసుకున్న చర్యలు ప్రశంసనీయం అని ఎమ్మెల్యే అన్నారు.




సదస్సు విశాఖలో జరిగినా పెట్టుబడులు మాత్రం రాష్ట్రం మొత్తం 26 జిల్లాలకు వెళ్లేలా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషి చేశారని ప్రతి జిల్లాకు ప్రత్యేక పరిశ్రమలు, ప్రతి నియోజకవర్గానికి ఒక ఎమ్మెస్ఎంఇ పార్క్ ఏర్పాటు చేసి ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.
జగన్ పాలనలో రాష్ట్రం విడిచి వెళ్లిన కంపెనీలు తిరిగి రావడం చాలా పెద్ద పరిణామం అని ప్రవీణ్ అన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ విజన్ తో %-% ఆంధ్రప్రదేశ్ మళ్లీ అభివృద్ధి ట్రాక్ లో దూసుకెళ్తోందని సి11 సమ్మిట్ ఈ మార్పుకు పునాది" అని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు.

# విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కొమ్మలపాటి



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా : సత్తెనపల్లి నియోజకవర్గం సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల గ్రామ హైస్కూల్ వ్యవస్థాపకులు కీర్తిశేషులు మక్కపాటి వెంకట మురహరిరావు కాంస్య విగ్రహావిష్కరణ" కార్యక్రమంలో స్థానిక



నాయకులతో కలిసి పాల్గొని నివాళి అర్పించిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి

చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ, "నష్టాల్లో ఉన్న స్టీల్ ప్లాంట్‌ను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆయన కృషితోనే కేంద్ర ప్రభుత్వం నుంచి సుమారు రూ.11,400 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం తరపున నీరు, విద్యుత్, పన్నుల రూపంలో మరో రూ.2,600 కోట్లు కలిపి దాదాపు రూ.14,000 కోట్ల ఆర్థిక సాయం అందింది. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఒక కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థకు ఈ స్థాయిలో అండగా నిలిచిన దాఖలాలు లేవు. 'విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు' అనే నినాదాన్ని నిజం చేస్తూ, కార్మికులు, నిర్వాసితుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నాం" అని వివరించారు."ప్రభుత్వం ప్రజాధనాన్ని, పన్నుల రూపంలో వచ్చిన డబ్బును ప్లాంట్ కోసం వెచ్చిస్తోంది. కాబట్టి యాజమాన్యం, కార్మికులు బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్లాంట్‌ను లాభాల్లోకి తీసుకురావాలని చెప్పడమే ముఖ్యమంత్రి ఉద్దేశం. కానీ, వైసీపీ నాయకులతో కలిసి కొందరు ఆయన మాటలను వక్రీకరించి కార్మికులకు వ్యతిరేకంగా మాట్లాడినట్లు దుష్ప్రచారం చేస్తున్నారు. ఇది అత్యంత దారుణం" అని పల్లా ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో 2000 సంవత్సరంలో వాజ్‌పేయి ప్రధానిగా ఉన్నప్పుడు కూడా చంద్రబాబు రూ.1350 కోట్లు, ఆ తర్వాత మరోసారి రూ.1440 కోట్లు తీసుకువచ్చి స్టీల్ ప్లాంట్‌ను నిలబెట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. "కేవలం 30 శాతం పనులు జరుగుతున్న ప్లాంట్‌ను 80 శాతం పనులు జరిగేలా చేశాం. ఈ రోజు స్టీల్ ప్లాంట్ నడుస్తోందంటే అది ఎన్డీయే కూటమి చలవే. ఈ నిజాన్ని కార్మికులు, ప్రజలు గ్రహించాలి. అనవసరంగా అధికారులపై బురదజల్లడం, కార్మికులలో భయాందోళనలు సృష్టించడం వంటి చర్యలను ప్రతిపక్షాలు మానుకోవాలి. ప్రభుత్వం, యాజమాన్యం, కార్మికులతో పాటు ప్రతిపక్షం కూడా బాధ్యతగా వ్యవహరించి, స్టీల్ ప్లాంట్‌ను సమిష్టిగా ముందుకు తీసుకెళ్లాలి" అని పల్లా శ్రీనివాస్ హితవు పలికారు. ప్రజలు విజ్ఞులని, ఇలాంటి వక్రీకరణలను నమ్మబోరని, ఎన్డీయే కూటమిపై వారికి అపారమైన విశ్వాసం ఉందని ఆయన పేర్కొన్నారు.

# కాలవలో పూడికలు తీయించిన డిసి చైర్మన్ వడ్లమూడి అప్పారావు



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : పెదకూరపాడు గ్రామంలోని రైల్వే స్టేషన్ రహదారిలో పిచ్చికాలవలో శుభ్రంగా నాచు తొలగించి కాలవలోని పూడిక తీయించారు డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు . సందర్భంగా రైతులంతా హర్షం వ్యక్తం చేశారు అప్పారావు మాట్లాడుతూ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆదేశాలతో చివరి భూముల వరకు కచ్చితంగా నీరందిస్తామని తెలిపారు .

# గృహప్రవేశానికి హాజరైన కొమ్మాలపాటి శ్రీధర్





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా : గుంటూరు నగరంలో కొమ్మినేని ప్రసాద్ నూతన గృహ ప్రవేశం కార్యక్రమం సందర్భంగా వెళ్లి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్

## పల్నాడు జిల్లా, సత్తెనపల్లి పట్టణంలోని శరభయ్య గుప్త హైందవోన్నత పాఠశాల ఆటస్థలం లో (గ్రౌండ్) శనీశ్వర పాశుపత రుద్ర మహాయాగం రెండవ రోజు యొక్క దృశ్యాలు





# సినిమా




## రీతూ చౌదరీ కామెంట్స్..

బిగ్ బాస్ సీజన్ 9.. మరో నాలుగు వారాల్లో పూర్తి కానుంది. ఇప్పుడు టైటిల్ విన్నర్ రేసులో తనూజ దూసుకుపోతుంది. ఆ తర్వాత సుమన్ శెట్టి, భరణి, ఇమ్మాన్యుయేల్, కళ్యాణ్, డీమాన్, రీతూ ఉండగా.. తన ఆట తీరు, ప్రవర్తనతో నెగిటివిటీని మూటగట్టుకుంటుంది దివ్య నిఖిత. నిజానికి ఈ వారం ఆమెకు తక్కువ ఓటింగ్ రాగా.. నిఖిల్, గౌరవ్ ఇద్దరినీ ఎలిమినేట్ చేశారు. ఇక ఇందులో రీతూ చౌదరి గురించి జనాలకు ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇప్పటికే బుల్లితెరపై చాలా పాపులర్. షోలు, వివాదాలతో నిత్యం వార్తలలో నిలిచింది. ఇప్పుడు బిగ్ బాస్ షోలో తన ఆట తీరుతో నెట్టుకోస్తుంది. ఇదెలా ఉంటే.. తాజాగా ఆదివారం నాటి ఎపిసోడ్ లో రీతూ చౌదరీ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరలవుతున్నాయి.

ఆదివారం నాటి ఎపిసోడ్ లో ఎప్పటిలాగే మాస్ అండ్ స్టైలిష్ లుక్ లో ఎంట్రీ ఇచ్చారు నాగార్జున. ఈసారి నాగ్ తోపాటు స్టేజ్ పైకి నాగ చైతన్య సైతం వచ్చి సందడి చేశారు. ఈ క్రమంలోనే “నాకు యాక్టింగ్‌తో పాటు రేసింగ్ అంటే బాగా ఇష్టమని మీకు తెలుసు. నాలుగేళ్ల క్రితం ఇండియన్ రేసింగ్ లీగ్ అని ఓ ఫెస్టివల్ స్టార్ట్ అయ్యింది. అందులో హైదరాబాద్ బ్లాక్ బర్డ్స్ టీమ్‌కి నేనే ఓనర్‌ను నేను” అంటూ నాగచైతన్య చెప్పడంతో నాగార్జున రియాక్ట్ అయ్యారు. నాకు తెలియకుండా ఎప్పుడు చేశావని అడగ్గా.. చేశానులే అని అన్నాడు చైతూ. ఇక తర్వాత హౌస్మేట్స్ అందరికీ పరిచయం చేశారు.

చైతూను చూడగానే రీతూ మాట్లాడుతూ.. “మీరంటే పిచ్చి నాకు ” అని చెప్పింది. ఆ తర్వాత నాగార్జున మాట్లాడుతూ.. నేనంటే ఇష్టమని అన్నావు గా అని అనడంతో.. ఎప్పటికీ మీరు మీరే సార్ అని చెప్పింది. చైతూలో నీకు బాగా నచ్చిన విషయం ఏంటో చెప్పమని నాగ్ అడగ్గా.. చైతూ సార్ కాళ్లు ఉంటాయ్ సార్.. ఎంత తెల్లగా ఉంటాయో.. శిల్పాన్ని చెక్కినట్లుగా ఉంటారు అని రీతూ చెప్పడంతో.. ఆ శిల్పాన్ని చెక్కింది నేనే అంటూ పంచ్ వేశారు నాగ్.

ఆ తర్వాత నాగ్ మాట్లాడుతూ.. నిన్ను బైక్ మీద తీసుకుని వెళ్తాడని అనడంతో.. వెంటనే నేను వచ్చేస్తాను.. ఆయన కోసం ఎలిమినేట్ అయి ఇంట్లోంచి బయటకు వచ్చేయడానికి సైతం ఓకే అని చెప్పేసింది. దీంతో.. చైతూ మాట్లాడుతూ..నువ్వు గెలిచినా కూడా తర్వాత నిన్ను బైక్ మీద తీసుకెళ్తా అని అనడంతో సంతోషంతో పొంగిపోయింది.






## ఆరోగ్యానికి అమృతం..! లాభాలు తెలిస్తే..

మొలలు, వీటినే హెమోరాయిడ్స్ అని కూడా అంటారు. ఇవి మలద్వారం, పురీషనాళం లోపల వాపు, నొప్పి, రక్తస్రావం కలిగించే సిరలు. ఈ సమస్య ఉన్నవారు చాలా ఇబ్బందిపడుతుంటారు. కూర్చోవడం, నడవడం, చివరికి మలవిసర్జన చేయడం కూడా కష్టంగా మారుతుంది. అయితే, శుభవార్త ఏమిటంటే, మనకు ప్రకృతి ప్రసాదించిన ముల్లంగి ఈ సమస్యకు ఒక సహజ పరిష్కారం.మొలల సమస్యతో బాధపడేవారికి ముల్లంగి ఒక వరం లాంటిది. దీనిని సరైన పద్ధతిలో ఉపయోగించడం ద్వారా మొలల వల్ల కలిగే బాధల నుండి సహజంగా ఉపశమనం పొందవచ్చు. ముల్లంగిలోని గుణాలు మొలల వల్ల కలిగే వాపు, నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. తద్వారా మలబద్ధకం, మొలల సమస్యలు రాకుండా చూస్తుంది. ప్రతిరోజూ ఉదయం పరగడుపున ఒక గ్లాసు ముల్లంగి రసం తాగడం వల్ల మొలల సమస్య తగ్గుతుంది. ముల్లంగిని సన్నగా తురిమి, పెరుగు, నిమ్మరసం, కొత్తిమీరతో కలిపి తీసుకోవచ్చు.

ముల్లంగిలో అధిక మొత్తంలో పీచుపదార్థం ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది. మలం సులభంగా కదిలేలా చేస్తుంది. తద్వారా మొలలపై ఒత్తిడి తగ్గుతుంది. దీనిలో నీటి శాతం అధికంగా ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. ముల్లంగిలో యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి.ముల్లంగి రసం రక్తస్రావాన్ని ఆపడానికి సహాయపడుతుంది. అయితే, సరైన ఆహారపు అలవాట్లు, జీవనశైలి మార్పులు చేసుకోవడం కూడా చాలా ముఖ్యం. ముల్లంగితో కూర, పచ్చడి వంటివి తయారుచేసుకొని ఆహారంలో భాగంగా చేసుకోవచ్చు. అంతే కాకుండా వీటిని మెత్తగా పేస్ట్ చేసి, మొలలపై రాయడం వలన నొప్పి , వాపు తగ్గుతాయి.



## ఇది మామూలు ఆకు కాదు..

బొప్పాయి పండు మాత్రమే కాదు.. దాని ఆకులు కూడా లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ముఖ్యంగా విటమిన్లు, మినరల్స్, యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉండే బొప్పాయి ఆకులను శతాబ్దాలుగా ఆయుర్వేదంలో ఔషధంగా ఉపయోగిస్తున్నారు. డెంగ్యూ, చికున్‌గున్యా వంటి సమయాల్లో ఇవి ప్లేట్‌లెట్ కౌంట్‌ను పెంచడంలో కీలకపాత్ర పోషిస్తాయని అధ్యయనాలు నిరూపిస్తున్నాయి.డెంగ్యూకి తక్షణ ఉపశమనం

బొప్పాయి ఆకుల యొక్క అతి ముఖ్యమైన పని ప్లేట్‌లెట్ కౌంట్‌ను పెంచడం. డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా వంటి వైరల్ ఇన్‌ఫెక్షన్ల సమయంలో బొప్పాయి ఆకుల రసం తక్షణ ఉపశమనాన్ని ఇస్తుంది. %దీవీజ% కాంప్లిమెంటరీ మెడిసిన్ అండ్ థెరపీస్‌లో ప్రచురించబడిన అధ్యయనం ప్రకారం, బొప్పాయి ఆకుల రసం డెంగ్యూ రోగులలో ప్లేట్‌లెట్ కౌంట్‌ను గణనీయంగా పెంచుతుంది. బొప్పాయి ఆకుల్లోని సమ్మేళనాలు ఎముక మజ్జను ప్రేరేపించి, ఎక్కువ ప్లేట్‌లెట్లను ఉత్పత్తి చేయడానికి సహాయపడతాయి.

రోగనిరోధక శక్తి, జీర్ణక్రియకు మద్దతు

బొప్పాయి ఆకులు మొత్తం ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి:రోగనిరోధకత: వీటిలో విటమిన్లు %ూ, జ, జు% పుష్కలంగా ఉండటం వలన రోగనిరోధక శక్తి బలోపేతమవుతుంది.

జీర్ణక్రియ మెరుగు: పపైన్, కైమోపాపైన్ వంటి శక్తివంతమైన ఎంజైమ్‌లు ఉండటం వలన ప్రోటీన్లను విచ్ఛిన్నం చేసి, జీర్ణక్రియ సాఫీగా జరగడానికి సహాయపడతాయి. మలబద్ధకం, ఉబ్బరం మరియు యాసిడ్ రిఫ్లక్స్‌ను తగ్గిస్తాయి.

కాలేయ రక్షణ: ఈ ఆకులలోని యాంటీఆక్సిడెంట్లు కాలేయ పనితీరుకు మద్దతు ఇస్తాయి. శరీరం నుండి విషాన్ని తొలగిస్తాయి. కొవ్వు కాలేయం వల్ల కలిగే నష్టం నుండి రక్షణ కల్పిస్తాయి.

గుండె ఆరోగ్యం, మధుమేహ నియంత్రణ

బొప్పాయి ఆకులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జీవనశైలికి సంబంధించిన వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది.

రక్తంలో చక్కెర: ఇవి ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రయోజనకరంగా ఉంటాయి.

గుండె ఆరోగ్యం: వీటిలోని ఫైబర్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్‌ను తగ్గించడం ద్వారా ఆరోగ్యకరమైన రక్తపోటు స్థాయిలకు మద్దతు ఇవ్వడం ద్వారా గుండె ఆరోగ్యానికి దోహదం చేస్తాయి.

చర్మం, జుట్టు, వాపు తగ్గింపు

బొప్పాయి ఆకుల్లోని సహజసిద్ధమైన లక్షణాలు శారీరక సౌందర్యానికి కూడా మేలు చేస్తాయి.

చర్మం %-% జుట్టు: వీటిలోని యాంటీమైక్రోబయల్ సమ్మేళనాలు మొటిమలు, పిగ్మెంటేషన్, తామర చికిత్సకు సహాయపడతాయి. గాయాలు మానడాన్ని ప్రోత్సహిస్తాయి. అలాగే చుండ్రును తగ్గించి, జుట్టు మూలాలను బలోపేతం చేసి ఆరోగ్యకరమైన పెరుగుదలను ప్రోత్సహిస్తాయి.

## కోల్‌కతా టెస్ట్ హీరో అసలు కథ ఇదే!

కోల్‌కతా టెస్ట్‌లో సౌతాఫ్రికా చేతిలో టీమిండియా 30 పరుగుల తేడాతో ఓటమి పాలైంది.చిన్న టార్గెట్ కూడా ఛేజ్ చేయలేకపోవడంతో దేశం మొత్తం షాక్‌లో ఉంది. కేవలం రెండున్నర రోజుల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌లో భారత్‌ను ఓడించడంలో కీలకపాత్ర పోషించిన వ్యక్తి.. సౌతాఫ్రికా స్పిన్నర్ సైమన్ హార్మర్. అతను రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి మొత్తం 8 వికెట్లు తీసి భారత బ్యాటింగ్‌ను కూల్చేశాడు. అయితే దాదాపు 10 ఏళ్ల తర్వాత భారత గడ్డపై టెస్ట్ మ్యాచ్ ఆడిన హార్మర్, ఇక్కడితో ఉన్న తన పాత అనుబంధాన్ని గుర్తు చేసుకున్నాడు. అతని అంతర్జాతీయ కెరీర్ తిరిగి పుంజుకోవడంలో ముంబైలోని సచిన్ టెండూల్కర్ జిమ్‌ఖానా ముఖ్య పాత్ర పోషించింది. స్పిన్నర్లకు అనుకూలించిన కోల్‌కతా పిచ్‌పై సైమన్ హార్మర్ అద్భుతంగా రాణించాడు. రెండు ఇన్నింగ్స్‌లలోనూ భారత బ్యాటర్లు అతని ముందు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. మొదటి ఇన్నింగ్స్ లో 15.2 ఓవర్లలో కేవలం 30 పరుగులు ఇచ్చి, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్ వికెట్లను తీశాడు.రెండో ఇన్నింగ్స్ లో 14 ఓవర్లలో 20 పరుగులు మాత్రమే ఇచ్చి, ధ్రువ్ జురెల్, రిషభ్ పంత్, రవీంద్ర జడేజా మరియు కుల్దీప్ యాదవ్ వంటి ముఖ్యమైన ఆటగాళ్లను అవుట్ చేసి భారత్ ఓటమికి పునాది వేశాడు.

2015లో అంతర్జాతీయ జట్టు నుంచి తొలగింపునకు గురైన తర్వాత సైమన్ హార్మర్ కెరీర్ కష్టాల్లో పడింది. ఆ సమయంలో అతను ఒక కీలక నిర్ణయం తీసుకున్నాడు. సౌతాఫ్రికా నుంచి నేరుగా భారత్‌కు వచ్చి, ముంబైలోని ఎంసీఏ సచిన్ టెండూల్కర్ జిమ్‌ఖానాలో దాదాపు 10 రోజులు గడిపాడు. అక్కడ ఉమేష్ పట్వాల్ అనే కోచ్‌తో కలిసి హార్మర్ తన బౌలింగ్‌పై తీవ్రంగా శ్రమించాడు. ఉమేష్‌ను హార్మర్ తన గురువుగా భావిస్తారు. అంతర్జాతీయ కెరీర్ ఆగిపోయిన తర్వాత బౌలింగ్ పట్టు, రన్-అప్‌తో సహా బౌలింగ్ చేసే విధానాన్ని ఉమేష్ పట్వాల్ పూర్తిగా మార్చేశారు. ముఖ్యంగా బంతిని పట్టుకునేటప్పుడు బొటనవేలు ఉపయోగించని హార్మర్‌కు, దానిని ఉపయోగించడం ఎలాగో నేర్పించారు. ఈ మార్పులన్నీ హార్మర్‌కు బాగా ఉపయోగపడ్డాయి.

ఉమేష్ పట్వాల్ వద్ద శిక్షణ తీసుకుని తన బౌలింగ్‌ను మెరుగుపరుచుకున్న తర్వాత, సైమన్ హార్మర్ 2017లో ఇంగ్లాండ్‌లో కోల్‌పాక్ డీల్ చేసుకున్నాడు. కోల్‌పాక్ డీల్ అంటే, ఆటగాడు తమ అంతర్జాతీయ కెరీర్‌కు కొంతకాలం దూరంగా ఉండి, విదేశీ ఆటగాడిగా కాకుండా దేశీయ ఆటగాడిగా కౌంటీ క్రికెట్‌లో ఆడే అవకాశం. దాదాపు ఏడేళ్ల విరామం తర్వాత, హార్మర్ 2022లో సౌతాఫ్రికా జాతీయ జట్టులోకి తిరిగి అడుగుపెట్టాడు. హార్మర్ ఇప్పటివరకు సౌతాఫ్రికా తరఫున 13 టెస్ట్ మ్యాచ్‌లలో 23.38 సగటుతో 60 వికెట్లు తీశాడు. ఇక భారత్‌పై అయితే కేవలం 3 టెస్టుల్లోనే 18 వికెట్లు పడగొట్టి, భారత్‌పై అత్యధిక వికెట్లు తీసిన సౌతాఫ్రికా స్పిన్నర్‌గా రికార్డు సృష్టించాడు.



## పాక్ టార్గెట్ 137

ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టోర్నమెంట్‌లో భారత్, పాకిస్థాన్ మధ్య దోహా వేదికగా ఉత్కంఠభరితమైన పోరు జరుగుతోంది. ఈ పోరులో భారత యువ జట్టు సాధారణ స్కోరుకే పరిమితమైంది.ఈ టోర్నమెంట్‌లో ఇప్పటికే తొలి మ్యాచ్ గెలిచిన ఈ రెండు జట్లు తలపడగా, టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన భారత జట్టు నిర్ణీత 19 ఓవర్లలో 136 పరుగులకే ఆలౌట్ అయింది. భారత యువ జట్టులో 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ మెరుపు ఇన్నింగ్స్ ఆడినా, పాక్ బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్ ముందు మిగిలిన బ్యాట్స్‌మెన్ తలవంచడంతో భారత్.. పాకిస్థాన్‌కు 137 పరుగుల లక్ష్యాన్ని మాత్రమే నిర్దేశించగలిగింది.

ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ మెరుపు ఆరంభాన్ని అందించాడు. సూర్యవంశీ దూకుడుగా ఆడుతున్న సమయంలో సుఫియాన్ బౌలింగ్‌లో భారీ షాట్‌కు యత్నించి బౌండరీ లైన్ వద్ద ఫైక్‌కు క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. పాకిస్థాన్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో భారత్ స్కోరు 150 మార్కుకు దిగువకు పడిపోయింది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ విజయం సాధించాలంటే 137 పరుగులు చేయాల్సి ఉంది.

వైభవ్ సూర్యవంశీ ఈ మ్యాచ్‌లో టీమిండియా ఇన్నింగ్స్‌ను దూకుడుగా ప్రారంభించాడు. మ్యాచ్ మొదటి బంతిని బౌండరీకి పంపి తన ఉద్దేశాన్ని చాటాడు. ఫోర్లు, సిక్సర్లతో విరుచుకుపడి జట్టుకు వేగవంతమైన ఆరంభాన్ని ఇచ్చాడు. అయితే, మరో ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య కేవలం 10 పరుగులు మాత్రమే చేసి అవుటయ్యాడు. ఆ తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన నమన్ ధీర్ క్రీజులో నిలబడి, వైభవ్ సూర్యవంశీతో కలిసి 49 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. సూర్యవంశీ 45 పరుగులు చేసి అవుట్ కాగా, నమన్ ధీర్ 35 పరుగులు చేసి జట్టుకు అండగా నిలిచాడు.



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jaganan̲na colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.